క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కుప్పం రూరల్: కుప్పం 132/33 కేవీ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 7 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సర ఫరా నిలుపుదల చేస్తున్నట్టు రెస్కో ఎండీ. ప్రభాకర్ తెలిపారు. కుప్పం, గుడుపల్లె మండలాల పరిధిలో సరఫరా ఉం డదని వినియోగదారులు, రైతులు దీనికి సహకరించాలని కోరారు.

చంద్రప్పకు డాక్టరేట్

కుప్పం: గుడుపల్లె ప్రభుత్వం జూనియర్ కళా శాలలో ఫిజిక్స్ లెక్చరర్‌గా పనిచేస్తున్న చం ద్రప్పకు ఎస్వీ యూనివర్సిటీ శుక్రవారం డాక్టరేట్ ప్రదానం చేసింది. భౌతిక శాస్త్రంలో ×కంపోజిషన్ డిపెండెంట్ వైట్ లైట్ ఎమిషన్ స్టడీస్ ఆఫ్ త్రీ ప్లస్ డోపెడ్ ఆక్సైడ్ అండ్ ఆక్సీఫ్లోరైడ్ గ్లాసెస్ ఫర్ లైటింగ్ అప్లికేషన్స్₹ అనే అంశంపై ఆయన రిటైర్డ్ ప్రొఫెసర్ జయశంకర్ పర్యవేక్షణపై పరిశోధన పత్రం సమర్పించారు. దీనికి డాక్టరేట్ ప్రకటించి నట్టు వర్సిటీ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

విరూపాక్షి మారెమ్మకు ప్రత్యేక పూజలు



విరూపాక్షి మారెమ్మ

పుంగనూరు: పట్టణంలో బస్టాండులోని శ్రీవి రూపాక్షి మారెమ్మ దేవాలయంలో శుక్రవారం రాహుకాల పూజలు నిర్వహించారు. అమ్మవా రిని ప్రత్యేకంగా పూలతో అలంకరించి, పూజలు చేశారు. మహిళలు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారికి నేతిదీపాలు వెలిగించి, చల్లముద్ద పెట్టి మొక్కులు చెల్లించారు.

చేపల చెరువు వివాదంపై ఫిర్యాదు

శాంతిపురం: సోగడబల్ల పెద్దచెరువులో చేపల వేటకు కొందరు ఇబ్బందులు కలిగిస్తున్నారని బోయనపల్లెకు చెందిన మత్స్యకారులు రాళ్ల బూదుగూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారి పిర్యాదు..చేపల వ్యాపారంతో ఉపాధి పొందుతున్న మత్స్యకారుల సహకార సంఘం సభ్యులకు సోగడబల్ల పెద్ద చెరువుపై హక్కులు కల్పిస్తూ 2018లో అప్పటి ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. కానీ కొందరు మత్స్యకారులను అడ్డుకోవడంతో వారు అప్పట్లో హైకోర్టును ఆశ్రయించారు. విచారణ అనంతరం కోర్టు చేపలు పట్టడం వృత్తిగా ఉన్న వారికి అనుకూ లంగా తీర్పునిచ్చింది. దీంతో మత్స్యకారులు సుమారు రూ.4 లక్షల విలువైన చేప పిల్లలను చెరువులో వదిలి, వాటికి మేత వేసేవారు. అయితే మళ్లీ కొందరు వారిని చెరువులో చేపలు పట్టకుండా అడ్డుకున్నారు. బుధవారం వారే దౌర్జన్యంగా చెరువులో దిగి చేపలు పట్టు కుపోయారు. దీనిపై మత్స్యకారులు పోలీ సులను ఆశ్రయించారు. చేపలు పట్టుకుపో యిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవ డంతోపాటు హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలని పోలీసులను కోరారు.

కల్యాణం..కమనీయం


కల్యాణోత్సవం నిర్వహిస్తున్న వేద పండితులు

చౌడేపల్లె: మండలంలో సింగిరిగుంటలోని శ్రీవి జయ వినాయక స్వామి దేవస్థానంలో శుక్ర వారం సిద్ధి బుద్ధి విజయ వినాయకస్వామికి కల్యాణోత్సవం కనుల పండువగా నిర్వహిం చారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ ఆలయం వద్ద ప్రత్యేక హోమ పూజలు చేశారు. అనంతరం గ్రామస్తుల ఆధ్వర్యంలో స్వామివార్ల ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా ముస్తాబు చేశారు. భక్త జన సందడి నడుమ శాస్త్రోక్తంగా కల్యాణోత్సవం నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. రాత్రి పుష్పప ల్లకిలో ఉత్సవ మూర్తులను ఊరేగించారు.

ఈరోజు

డయల్ యువర్ డీఎం

పుంగనూరు: స్థానిక ఆర్టీసీ డిపోలో డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని శనివారం ఉదయం 11 గంటల నుంచి నిర్వహిస్తామని డిపో మేనేజర్ సుధాకరయ్య శుక్రవారం తెలి పారు. ఆర్టీసీ సేవలపై సలహాలు-సూచనలు, ఎక్కడైనా బస్సుల సమస్యలు, ఇతరత్రా అం శాలపై ఫిర్యాదు చేయవచ్చన్నారు. దీనికోసం 9100941850 సెల్ నంబర్‌కు ఫోన్ చేసి తెలి యజేయాలని కోరారు.

వాసవీ జయంత్యుత్సవం

బైరెడ్డిపల్లె: స్థానిక శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో శనివారం వాసవీ జయింత్యుత్స వాలను నిర్వహించనున్నట్టు వాసవీ ఫౌండే షన్ నిర్వాహకులు తెలిపారు. ఉదయం సుప్రభాతం, వాసుదేవ పుణ్యాహోమం, పం చామృత అభిషేకం, మహాగణపతి పూజ, కలశస్థాపన, రక్షాబంధన, కలశారాధన, అగి ్నముఖ ప్రయోగం.. తదితర పూజలు నిర్వ హిస్తున్నట్లు చెప్పారు. రాత్రి అమ్మవారి గ్రామోత్సవం నిర్వహించనున్నట్టు చెప్పారు.

చింత చిగురు కోతకొచ్చిందో!


- చింత చిగురుకోసం జనం ఆసక్తి
- సి- విటమిన్ పుష్కలం
- ఒంట్లో వేడిమిని తగ్గించడంలో ఇది కీలకం


తాజా చింతచిగురు


పలమనేరు పట్టణ సమీపంలోని ఆర్డీవో కార్యాలయం వద్ద చిగురుతో నిండిన చింత చెట్టు


పలమనేరు: జిల్లాలోనే చింత చెట్లు ఎక్కువగా పల మనేరు రెవెన్యూ డివిజన్‌లో ఉన్నాయి. ఆకురాలిన చింతచెట్లు ప్రస్తుతం చిగురించాయి. ఈ సీజన్ వస్తే ఈ ప్రాంతంలోని పలువురు ఇళ్లలో చింతచిగురు చారును ఇష్టంగా వండుతుంటారు. దీంతో లేత చిగురుకోసం చింత చెట్లవద్ద జనం కని పిస్తున్నారు. చింత మనకు ప్రకృతి ప్రసా దించిన వరంలాంటిది. దీనికి తోడు చింత చిగురులో సి-విటమిన్ పుష్కలంగా ఉం టుందని వైద్యులు చెబుతున్నారు. పూర్వీ కుల కాలం నుంచి ఈ ప్రాంతంలో చింత చిగురుచారుకు భలే క్రేజుంది. చిగురులో లేత వంకాయలేసి, చారు కాచి, రాగి సంగ టితో కలిపి తింటే నోట్లో నీళ్లు ఊరాల్సిం దే! ఒక్కసారి తింటే మళ్లీ మళ్లీ తినాలనిపిం చే చింత చిగురు సీజన్ ఇక నెల రోజులు మాత్రమే ఉంటుంది. ఆ తర్వాత చెట్లలోని చిగురు ముదిరిపోతుంది. అందుకే ఈ సీజ న్‌లో దొరికే చిగురు కోసం ప్రజలు ఎక్కువ ఆసక్తిని చూపుతారు. ఎండా కాలంలో ఒంట్లో వేడి తగ్గించడానికి ఇది ఎంతగానో ఉపకరిస్తుంది.

చింత చిగురు తప్పకుండా తినాలి




ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెల నుంచి మే చివరి వారందాకా చింత చెట్లలో చిగురు వస్తుంది. ఆపై చిగురు ముదిరిపోతుంది. అప్పుడు రుచి ఉండదు. ఈ ప్రాంతంలో సీజన ల్‌గా దొరికే చిగురును చింత చిగురును చారు చేస్తుంటారు.గతంలో గ్రామాల్లో ఎక్కువగా చేసుకునే చిగురు చారు ఇప్పుడు పట్టణా ల్లోనూ కొందరు విక్రయిస్తున్నారు. రత్నక్క, కొలమాసనపల్లె, పలమనేరు మండలం

చిగురు చారంటే భలే ఇష్టం



నేను చిన్నప్పటి నుం చి గ్రామీణ వాతావ రణంలో పెరిగిన వాణ్ని. ఈ సీజన్‌లో చింతచెట్లలో చిగురు రాగానే చిగురు కోసుకొచ్చి ఇంట్లో మా అమ్మకిచ్చి చారు చేసుకుని దానికి రాగి సంగటితో తింటే అదిరిపోయే టేస్ట్ అది. ఇప్పటికీ నాకు సీజనల్ కాయలన్నా, చిగురన్నా చా ఇష్టం.
వెంకటేగౌడ, ఎమ్మెల్యే, పలమనేరు

చింత చిగురులో సి విటమిన్ పుష్కలం



చింత చిగురులో ఎక్కువగా విటమిన్-సి ఉంటుంది. ఇది మనిషిలో నష్టపోయిన కణజా లాన్ని సరిచేస్తుంది. శరీరంలో కొల్లాజెన్ నిర్మాణం, ఐరన్ సం గ్రహణ, దెబ్బలు, గాయాలను మాన్పుతుంది. ముఖ్యంగా ఎముకలు, దంతాలు గట్టిగా ఉండేలా చేస్తుంది. శరీరంలో యాంటీ యాక్సిడెంట్లను బాగా అందిస్తుంది. ఈ సీజన్‌లో తప్పకుండా తినాలి.
– డాక్టర్ మల్లికార్జున రెడ్డి, ప్రభుత్వ వైద్యులు, పలమనేరు

గంగమ్మ జాతరలో అన్న ప్రసాదం


అన్నదానం కార్యక్రమంలో భోజనం చేస్తున్న భక్తులు

- వేలాది మంది భక్తులకు అన్నదానం
- భారీగా తరలి వచ్చిన భక్తులు

కుప్పం: స్థానిక శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ జాతర సందర్భంగా శుక్రవారం ఆలయ ప్రాంగణం లో భక్తులకు అన్నదానం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా జాతర అంగరంగ వైభ వంగా సాగేది. ఈ ఏడాది సార్వత్రిక ఎన్నికల వలన ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో ఇక్కడ జాతర నిర్వహణను దేవదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. జాతరకు భక్తులు తరలివచ్చి ఆలయంలో నిర్వహించే కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఈ క్రమంలో శుక్ర వారం ఆలయ ప్రాంగణంలో పెద్ద ఎత్తున అన్న దానం చేశారు. భక్తులు అమ్మవారి అంబలి పోసి, పొంగళ్లు పెట్టి, మొక్కులు చెల్లించారు. భక్తులకు ఒక వైపు టేబుళ్లు వేసి అన్నప్రసాదం వడ్డించారు. మరోవైపు బఫే పద్ధతిలోనూ అందజేశారు.

20 నుంచి జాతర

ఈ నెల 20వ తేదీ నుంచి మూడు రోజుల పాటు జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించ నున్నారు. 20వ తేది సోమవారం ముత్తమారెమ్మ అగ్నిగుండ ప్రవేశం, 21 మంగళవారం పాతపే టలోని బావి నుంచి శిరస్సు ఊరేగింపు పట్టణ వీధుల్లో పలకవాయిద్యాల హోరు నడుమ నిర్వహి స్తారు. మంగళవారం ఉదయం 7 గంటలకు ప్రారం భం అయితే మరుసటి రోజు బుధవారం ఉదయం 9 గంటలకు వరకు పట్టణంలోని ప్రతి వీధిలో ఊరే గింపు అనంతరం శిరస్సును ఆలయానికి చేరు స్తారు. ఇక చివరి రోజు బుధవారం అమ్మవారి విశ్వరూప దర్శనం కార్యక్రమం ఉంటుంది. అర్ధ రాత్రి 12 గంటలకు శిరస్సును తొలగించి నిమజ్జనం చేయడంతో జాతర ముగుస్తుంది.


భక్తులకు బఫే పద్ధతితో చేస్తున్న అన్నదానం

కనబడని పోలీసు బందోబస్తు

శుక్రవారం తిరుపతి గంగమ్మమ దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో పోలీసు బందోబస్తు కనబడ లేదు. ఆలయం ఎదుట రోడ్డు బ్లాక్ చేసి రోడ్డుపై భక్తులకు భోజనాలు వడ్డించారు. శుక్రవారం కావడంలో భక్తుల రద్దీ పెరిగి అన్నదానం వద్ద భక్తులతో కిక్కిరిసింది. సుమారు 4 వేల మంది దాకా భక్తుల దేవా లయ ప్రాంగణంలో కిటకిటలాడారు. భక్తు లను నియంత్రించేందుకు ఆలయ అధికా రులు, స్థానిక నాయకులు కష్టపడ్డారు. సోమ, మంగళ, బుధవారాల్లో పోలీసు శాఖ ఇలాగే ఉదాశీనత కనబరిస్తే భక్తులకు ఇబ్బం దులు తప్పవని స్థానికులు అంటున్నారు.


అన్నదానం కోసం క్యూలో ఉన్న భక్తులు

బోరు, మోటారు ఓకే..పైపులైనేదీ?

- తాగునీటి కోసం అవస్థలు పడుతున్న శెట్టిపల్లె


శెట్టిపల్లెలో నిరుపయోగంగా ఉన్న మోటారు బిగించిన బోరు

గుడుపల్లె: పుష్కలంగా బోరులో నీరు ఉన్నప్పటికీ తమ గొంతులు తడవడం లేదని తాగునీటి సమ స్యపై శెట్టిపల్లె వాసులు వాపోతున్నారు. వివరా లు..మండలంలోని శెట్టిపల్లెలో రోడ్డు పక్కన బోరు ఉంది. అందులో పుష్కలంగా నీళ్లు ఉండ డంతో ఆరునెలల క్రితం మోటారు, పైపులు బిగించారు. ఆపై అసలు పనులను విస్మరిం చారు. బోరు నుంచి గ్రామానికి పైపులైను వేయ కపోవడంతో నీటి కష్టాలు తప్పలేదు. గ్రామానికి పర్లాంగు దూరంలో ఉన్న డైరెక్ట్ పంపింగ్ బోరు వద్దకు వెళ్లి నీళ్లు తెచ్చుకుంటున్నారు. ప్రభుత్వం ఇంటింటా కుళాయిలు వేసి నీటి సమస్యలు తీర్చ డానికి ప్రాధాన్యత ఇస్తున్నా ఇక్కడి నాయకుల అలసత్వం తమకు శాపంగా మారిందని, పలు మార్లు నాయకులకు, అధికారులకు తెలి యజేసినా ఫలితం శూన్యమని గ్రామస్తులు మం డిపడుతున్నారు. ఇకనైనా స్పందించి పైపులైను, కొళాయిలు వేయాలని కోరుతున్నారు.


కూడళ్లలో బెంచీలు ఏర్పాటు


బెంచీలు ఏర్పాటు చేసిన మానవత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు

పుంగనూరు: తమ సంస్థ ద్వారా ప్రజలకు వీలై నంత వరకు ఎక్కువగా సామాజిక సేవలు అంది వ్వడమే లక్ష్యమని మానవత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పూల త్యాగరాజు, డాక్టర్ నందీ శ్వరయ్య తెలిపారు. ఒక్కొక్కటి రూ.4 వేల విలువ చేసే 50 బెంచీలను శుక్రవారం పట్టణం లోని కూడలి ప్రాంతాలు, ప్రభుత్వ కార్యాలయా లలో ఏర్పాటు చేశారు. త్యాగరాజు మాట్లాడుతూ, పట్టణానికి వచ్చే ప్రజలు సేద తీరేందుకు ముఖ్యమైన ప్రాంతాలలో బెంచీలు ఏర్పాటు చేశామన్నారు. మరిన్ని సేవలు అందిం చేందుకు సంస్థ ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే వైకుంఠ రథం, ఫ్రీజర్ బాక్సులు ఏర్పాటు చేసి, ఉచిత సేవలు అందిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు నారాయణరెడ్డి , హరినాథరెడ్డి, నానబాల గణేష్, అనిల్, రమణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్బీకేలలో పంపిణీకి వేరుశనగ విత్తనాలు సిద్ధం

- ఏడీ శివకుమార్


పుంగనూరుకు దిగుమతైన వేరుశనగ విత్తనాలను పరిశీలిస్తున్న ఏడీ శివకుమార్

పుంగనూరు: ప్రభుత్వాదేశాల మేరకు రైతు భరోసా కేంద్రాలలో 40 శాతం సబ్సిడీతో వేరుశ నగ విత్తనాలు రైతులకు పంపిణీ చేసేందుకు సిద్ధం చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ ఏడీ శివకు మార్ తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. డివిజన్ పరిధిలోని 111 ఆర్బీ కేలలో వేరుశనగ విత్తనాలను ఉంచినట్లు చెప్పారు. మండలాల వారీగా..పుంగనూరుకు 1950 క్వింటాళ్లు, చౌడేపల్లె 1350, సోమల 1088, సదుం 890, పెద్దపంజాణి1745, గంగవ రం1223, రొంపిచెర్ల 1100, పులిచెర్ల 1099 క్విం టాళ్లు పంపిణీ చేస్తామన్నారు. ప్రభుత్వం నిర్ణ యించిన ధర మేరకు కె-6 వేరుశనగ విత్తనాలు కేజి రూ.95 ఉందన్నారు. 40 శాతం రాయితీతో కేజి ధర రూ. 57 లకు ఇవ్వనున్నట్టు చెప్పారు. అలాగే నారాయణి విత్తనాలు కేజి ధర రూ. 97 ఉండగా, రాయితీ పోను కేజి రూ. 58.20 పైస లకు ఇవ్వనున్నట్లు తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు పంపిణీ తేదీ నిర్ణయిస్తామన్నారు. రైతు లకు సంబంధించి ఆయా ఆర్బీకేలలో ఆధార్, భూమి రికార్డులు చూపి విత్తనాలు పొందాల న్నారు. మండలాలకు అవసరమైన వేరుశనగ విత్తనాలతోపాటు జనుము, జీలుగకు విత్తనాల పంపిణీకి ప్రతిపాదనలు పంపామని చెప్పారు.

ఎన్నికల ఫలితాలపై పందేల జోరు

వి.కోట : రాష్ట్ర అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు సజావుగా ముగిసాయి. అభ్యర్థులు వారి అనుచ రులు రిలాక్స్ అవుతున్నారు. అయితే ఇప్పుడు గెలుపెవరిదో? అనే దానిపై ఏ నలుగురు కలి సినా ఇదే హాట్ టాపిక్ అవుతోంది. అధికార, ప్రతిపక్ష పార్టీ అభ్యర్థులు గెలుపుపై ఎవరి లెక్కలు వారు వేసుకుని తమదే విజయం అని ధీ మాతో ఉంటున్నారు. మరోవైపు గెలుపోటము లపై సైతం పందేలు జోరుగా సాగుతున్నాయి. వేలు, లక్షలు, బంగారు ఉంగరాలు, చైన్‌లు, బైక్ లు..ఇలా పందేలు కాస్తున్నట్టు తెలియవచ్చింది. ఎన్నికల్లో ఎవరు గెలుస్తారు? ఎవరికి ఎన్ని సీట్లు, ఎంత మెజార్టీ వస్తుంది? సీఎంగా ఎవరు కూర్చుంటారు? పలమనేరు నియోజకవర్గంలో ఏ పార్టీ గెలుస్తుంది?.. మళ్లీ జగన్ననే అధికారం లోకి వస్తారని కొందరు..కాదు టీడీపీ కూటమి అని మరికొందరు ఇలా పందేలు మధ్యవర్తుల ద్వారా కడుతున్నట్టు సమాచారం. అయితే జూన్ 4 సమీపించే కొద్దీ బెట్టింగులు తార స్థాయికి చేరు కుంటాయని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

20న మండల సమావేశం

పుంగనూరు: మండల సర్వసభ్య సమావేశం ఈనెల 20న ఉదయం 10:30 గంటలకు నిర్వహించనున్నట్టు ఇన్‌చార్జ్ ఎంపీడీవో రాజేశ్వరి తెలిపారు. ఎన్నికల నిబంధనల మేరకు సమావేశంలో అత్యవసర కార్యక్ర మాలపై మాత్రమే సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. అధికారులందరూ హాజరు కావాలని కోరారు.

తిమ్మానాయునిపల్లె మార్గంలో ఆర్టీసీ బస్సు నడపరూ!


మండల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ ఎల్లప్ప

- మండల సమావేశంలో సర్పంచ్ మురళి వినతి

సదుం: మండలంలోని తిమ్మానాయునిపల్లె మా ర్గంలో ఆర్టీసీ బస్సును నడపాలని సర్పంచ్ మురళీ రెడ్డి కోరారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఎల్లప్ప అధ్యక్షతన మం డల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వివిధ సమస్యలపై సభ్యులు మాట్లాడారు. సర్పంచ్ మురళి మాట్లాడుతూ, తిమ్మానాయునిపల్లె మా ర్గంలో బస్సు సర్వీసు లేక ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు నెలలుగా అధికారులను కోరుతున్నా పట్టిం చుకోవడం లేదని మండిపడ్డారు. అలాగే చీకల చేను మార్గంలో కూడా ఆర్టీసీ సర్వీసు నడపాలని ఎంపీటీసీ మల్లికార్జున డిమాండ్ చేశారు. చల్లావా రిపల్లెలో తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బం దులు పడుతున్నారని వెంటనే తాగునీటి సమ స్యను పరిష్కరించాలని సర్పంచ్ శ్రీనివాస రెడ్డి కోరారు. ఖరీఫ్ సీజన్‌లో వేరుశనగ పంట సాగు కోసం సబ్సిడీ వేరుశనగ కాయలు వచ్చాయని మండల వ్యవసాయాధికారి హరిప్రసాద్ తెలి పారు. త్వరలోనే వేరుశనగ కాయలు పంపిణీ చేస్తా మని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సభ్యులు సమావేశం దృష్టికి తీసుకువ చ్చిన సమస్యలను పరిష్కరిస్తామని ఎంపీపీ హామీ ఇచ్చారు. సమావేశంలో ఎంఈఓ శ్రీరాములు, త హసీల్దార్, ఎంపీడీఓ, కార్యదర్శులు పాల్గొన్నారు.

రక్తపోటు నివారణపై అవగాహన ర్యాలీ


బైరెడ్డిపల్లె: అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బంది

బైరెడ్డిపల్లె: ప్రపంచ హైపర్ టెన్షన్ డే సందర్భంగా బైరెడ్డిపల్లె, తీర్థం పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాల్లో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారులు విజయ్‌చంద్ర, అరుణ్‌కుమార్ మాట్లాడారు. 30 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరూ బీపీ, షుగర్ పరీక్షలు చేయించుకోవాలన్నారు. అధిక ఒత్తిడికి గురికాకుండా ఉండాలన్నారు. బరువు అధి కంగా ఉన్నవారు కొవ్వు పదార్థాలను తినరాద న్నారు. ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండాలని సూచించారు. వీలైనంత వరకు నీళ్లు అధి కంగా తీసుకోవాలన్నారు. ఎక్కువగా శ్రమకు గురయ్యే పనులు చేయరాదన్నారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్లు సావిత్రమ్మ, కాంతమ్మ, సీహె చ్‌ఓలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

రక్తపోటుపై అప్రమత్తం

సదుం: రక్తపోటుపై ప్రజలు అప్రమత్తంగా ఉం డాలని చెరుకువారిపల్లె పీహెచ్‌సీ వైద్యాధికారి గిరీషా అన్నారు. ప్రపంచ రక్తపోటు దినోత్సవం సందర్భంగా చెరుకువారిపల్లెలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ మాట్లాడుతూ, 40 సంవ త్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ విధిగా రక్తపోటు పరీక్ష చేయించుకోవాలన్నారు. తలనొప్పి, తల తిర గడం, ఛాతీలో నొప్పి, చూపు మసక బారడం ..ఇత్యాది లక్షణాలు ఉన్నపక్షంలో వైద్య పరీక్షలు చేయించుకోవడం మంచిదన్నారు. రోజూ అరగం ట వాకింగ్, యోగా చేస్తే రక్తపోటు బారిన పడ రన్నారు. అలాగే ధూమ, మద్యపానానికి దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షణ అధికారులు నీలకంఠ, శిఖమణి, ఆరోగ్య కార్యక ర్తలు హేమ, సరస్వతి, రేవతి, రషీద్, శ్రావణి, దీప, జానకి తదితరులు పాల్గొన్నారు.


సదుం: చెరుకువారిపల్లెలో నిర్వహిస్తున్న అవగాహన ర్యాలీ

పుంగనూరులో..

పుంగనూరు: పరుగులమయమైన జీవితంలో మానసిక ఒత్తిళ్ల బారిన పడకుండా ప్రజలు జాగ్ర త్తలు తీసుకోవాలని, అలాగే జీవన విధానాన్ని మార్చుకోవాలని మెడికలాఫీసర్ డాక్టర్ మధుసూద నాచారి కోరారు. శుక్రవారం స్థానిక ఏరియా ఆసు పత్రిలో ప్రపంచ మానసిక ఒత్తిడి దినోత్సవంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్లు, సిబ్బంది , రోగులతో కలసి ఒత్తిడి తగ్గించుకుని, ఆరోగ్యాన్ని కాపాడుకుంటామని ప్రమాణం చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు రాహుల్, హిమశ్శైల జ, జశ్వంత్, శ్రీనివాసులు, ప్రశాంత్, రవి, రామాం జులు నాయక్, హరగోపాల్‌నాయక్, సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.


పుంగనూరు: ఏరియా ఆస్పత్రిలో...

చిన్నశేష, హంస వాహనాలపై విహరించిన కోనేటిరాయుడు

- వేడుకగా స్నపన తిరుమంజనం, ఉయ్యాలసేవ

గంగవరం: మండలంలోని టీటీడీ అనుబంధ కీల పట్ల శ్రీ కోనేటిరాయస్వామి ఆలయంలో నిర్వహి స్తున్న శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో రెండవ రోజు శుక్రవారం ఉదయం శ్రీదేవి భూదేవి సమేత కోనే టిరాయుడు నందగోపాలకృష్ణుడి అవతారంలో చిన్నశేష వాహనంపై పుర వీధుల్లో విహరించి భక్తులను అనుగ్రహించారు. అంతకు ముందు ఉదయం స్వామివారికి సుప్రభాతసేవ, తోమా లసేవ, అర్చన, చందన పుష్ప తాంబూలాదు లతో అభిషేకించి శ్రీవారి ఘంటానాదం అనం తరం నైవేద్యం సమర్పించారు. తరువాత తిరు చ్చిపై విహరించారు. మధ్యాహ్నం ఉభయ దేవే రులకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేతుడైన శ్రీకో నేటిరాయుడు సరస్వతీదేవి అలంకరణలో ఉయ్యాలపై కొలువుదీరారు. అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు అన్నమయ్య సంకీర్తనలు ఆలపించారు. రాత్రి శ్రీనివాసుడు విద్యాప్రదాత, ఆయురారోగ్యాలను ప్రసాదించే సరస్వతీదేవిగా అవతరించి, హంస వాహనంలో కొలువై, మేళ తాళాలు, మంగళవాయిద్యాలు, కోలాటాల నడుమ గ్రామ మాడవీధుల్లో విహరించారు. అడుగడుగునా భక్తులు టెంకాయలు కొట్టి కర్పూర నీరాజనాలు సమర్పించారు. కంకణబ ట్టార్ ఏకే. నరసింహాచార్యుల ఆధ్వర్యంలో బ్రహోత్సవాలు ఆగమోక్తంగా నిర్వహిస్తున్నారు. మూడవ రోజు శనివారం ఉదయం శ్రీవారు సిం హ వాహనం, రాత్రి ముత్యపుపందిరి వాహనం లో విహరిస్తారని టీటీడీ అధికారులు తెలిపారు. టీటీడీ ఏఈఓ గోపినాథ్, డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ గజేంద్ర పర్యవేక్షించారు.


హంసవాహనంపై విహరిస్తున్న కోనేటిరాయుడు


స్వామివారికి నిర్వహిస్తున్న స్నపన తిరుమంజనం


చిన్నశేష వాహనంపై విహరిస్తున్న కోనేటిరాయుడు


ఆలయ ప్రాంగణంలో కళాకారుల నృత్యప్రదర్శన